# సైకో జగన్‌ను తరిమికొడదాం

▸▸ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ▸▸ తెదేపాలో భారీ చేరికలు
▸▸ పార్టీ పండుగ కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

4




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి
నెల్లూరు



సోమవారం ఫిబ్రవరి 19 2024 పేజీలు : 8




మోసపూరిత మాటలు నమ్మొద్దు

# మంచి పాలనకు...
# మళ్లీ సిద్ధం

## రాప్తాడు సభలో సీఎం వైఎస్ జగన్ పిలుపు

▸▸ చంద్రబాబు నుఇంటికి పంపిద్దాం సిద్ధమా! ▸▸ చొక్కా మదపెడితే చంద్రబాబు బయటికి రావొద్దు
▸▸ ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లోనే ఉండాలి. ▸▸ సైకిల్ ఎప్పుడూ బయటే ఉండాలి.
▸▸ పేదలకు, పెత్తందారులకు మధ్య ఎన్నికల యుద్ధం ప్రజలకు మేలు చేసే పథకాలను ఆపేందుకు చూస్తున్నారు.
▸▸ వారి మోసపూరిత మాటలు నమ్మొద్దు ▸▸ అనంత జిల్లా రాప్తాడు సభలో సీఎం జగన్
▸▸ ఇతర రాష్ట్రాల్లో ఉంటూ మోసం చేయడానికి అప్పుడప్పుడు ఏపీకి వస్తుంటారు
▸▸ చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటైనా ఉందా?..
▸▸ జగన్ కు ప్రజాబలం లేకుంటే పొత్తుల కోసం వెంపర్లాట ఎందుకు బాబూ?
▸▸ ఈ ఎన్నికలు విశ్వసనీయత, వంచనకు మధ్య జరుగుతున్నాయి.. ▸▸ 57 నెలల పాలనలో 99 శాతం హామీలను అమలు చేశాం
▸▸ అనంత జన కెరటం తండ్రి సెంటిమెంటు.. యుద్ధానికి సిద్ధమైన జగన్ కిక్కిరిసిన రాప్తాడు సభ ఎండకు లెక్కచేయని జనం
▸▸ ఫ్లెక్సీలు జెండాలతో కలకల భారీ బందోబస్తు నడుమ పర్యటన 5000 మంది పోలీసులు పహారా సంక్షేమంతో కోట్లాది గుండెల
▸▸ తలుపు తట్టాం మన పథకాల గురించి ఒక్కొక్కరూ వంద మందికి చెప్పాలి ఇవి కీలక ఎన్నికలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి
▸▸ పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖి సైకిల్పై ఇంటికొస్తుంది బాబుకు ఓటేయడమంటే సామాజిక న్యాయం, డీబీటీని
▸▸ వద్దనుకోవటమే సీమలో జనసముద్రం ▸▸ ఇసుక వేస్తే రాలనంతగా కిక్కిరిసిన 250 ఎకరాల సభా ప్రాంగణం ఖాళీ లేక రోడ్లపై
నిలిచిపోయిన లక్షలాది మంది జనం దేశవ్యాప్తంగా ‘ట్రెండింగ్







వివరాలు
2 లో



ప్రజాప్రశ్న సోమవారం 19 ఫిబ్రవరి 2024

# మంచి పాలనకు మళ్లీ సిద్ధం

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** సిద్ధం సభకు జనం పోటెత్తారు, తండోపతండాలుగా తరలివచ్చారు. సీమ జిల్లాల నలుమూలల నుంచి జనం రావడంతో రాప్తాడు సభ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. 36 డిగ్రీల సెల్సియస్ దాకా ఎండ తీవ్రత నమోదయినప్పటికీ జనం లెక్కచేయకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచి సభా ప్రాంగణానికి తరలి రావడం మొదలుపెట్టారు. బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి 44 పై రాప్తాడు మండలం కేంద్రం ఉంటుంది. చెన్నై బళ్లారి బెంగళూరు జాతీయ రహదారి 42 ఇదే దారి గుండా వెళుతుంది. రహదారి మొత్తం పది కిలోమీటర్ల పొడవున సీఎం జగన్ కు స్వాగతం పలికేందుకు బ్యానర్లు ఫ్లెక్సీలను పోటాపోటీగా కట్టారు. స్థానిక ఎమ్మెల్యేలతో పాటు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టి పార్టీ కార్యకర్తలు నాయకులకు స్వాగతం పలికారు. పెద్ద పెద్ద బెలూన్లను గాలిలో ఎగురవేశారు. మహిళలు, రైతులు, కార్మికులు వివిధ సామాజిక వర్గాలకు సంబంధించిన నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టోపీలు, అదే కలర్ లో ఉన్న దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. సభా ప్రాంగణానికి తరలి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది ఉండకుండా తాగునీరు మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి రాకపోకలకు అనుగుణంగా వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. దీంతో సునాయాసంగా వేదిక ప్రాంతానికి తరలివచ్చారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండవసారి ఎన్నికలకు పోవడానికి ముందు అనంతపురంలో భారీ బహిరంగ సభ పెట్టి తర్వాత జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ విషయాన్ని ప్రస్తుతం నాయకులు గుర్తు చేసుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా అనంతపురంలో సభ పెట్టడంతో కచ్చితంగా అధికారంలోకి వస్తారని ఆ సెంటిమెంట్ పనిచేస్తుందని పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభ ఏర్పాట్లను దగ్గరుండి" పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఆదివారం రాప్తాడు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సంబంధించిన క్యాడర్ తరలి రావడంతో సభా ప్రాంగ ణం కిక్కిరిసిపోయింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి వేదిక వద్దకు జనం రావడం మొదలుపెట్టారు. వచ్చిన వారికి మజ్జిగ, నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాయంత్రం మూడున్నర గంటలకు పుట్టపర్తి నుంచి హెలీకాప్టర్లో వేదిక వద్దకు చేరుకున్నారు. జిల్లా అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడ నుంచి కాన్వాయ్ ద్వారా సభాస్థలికి వచ్చి నేరుగా ర్యాంపు మీద ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు.





అదేవిధంగా వెనక్కు నడుస్తూ అభివాదం చేస్తూ వేదిక మీదకు వచ్చి ప్రసంగం ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో పార్టీ కార్యకర్తలకు ఎన్నికల ఉగ్గుపాలు పోశారు. గడచిన ఐదు సంవత్సరాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఇచ్చిన పదవులు ప్రాధాన్యత వివరించారు. ఈ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని క్యాడర్కు హితబోధ చేశారు. ఏదైనా పొరపాటు జరిగితే సంక్షేమ పథకాలు మొత్తం ఆగిపోతాయని సుతిమెత్తగా హెచ్చరించారు. ప్రధానంగా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు కుతంత్రాల గురించి పూర్తిస్థాయిలో వివరించారు.

*మీ జగన్ పేరు చెబితే.. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, విద్యాకానుక, గోరుముద్ద, బాగుపడ్డ పాఠశాలలు, బైజూస్ కంటెంట్, బైలింగ్వల్ బుక్స్, ట్యాబ్లు, డిజిటల్ బోధనతో ఐఎఫ్పీ ప్యానళ్లు, తొలిసారిగా సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్, టోఫెల్ శిక్షణ, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం గుర్తొస్తాయి. పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్తో విద్యా దీవెన, వసతి దీవెన, జాబ్ ఓరియెంటెడ్గా కరిక్యులమ్ మార్పులు, ఆన్లైన్ వర్టికల్స్ చదువులతో అనుసంధానం.. ఇవన్నీ తల్లిదండ్రులకు వివరించాలి. ఇవన్నీ కొనసాగాలంటే, పిల్లలు అనర్గళంగా ఇంగ్లిషులో మాట్లాడాలంటే, పెత్తందార్ల పిల్లలతో పోటీ పడే పరిస్థితి రావాలంటే మీ అన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే జరుగుతుందని చెప్పండి. ఇవాళ ఒకటో తరగతిలో ఉన్న పేదింటి పాప, పేదింటి బాబు మరో 10-15 ఏళ్లలో అంతర్జాతీయ చదువులతో గొప్ప ఉద్యోగాలు సాధించాలంటే మీ అన్న ప్రభుత్వం మాత్రమే చేయగలుగుతుందని ప్రతి ఇంటికీ చెప్పండి. సైకిల్కు ఓటేయడం అంటే గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లీష్ మీడియం రద్దుకు ఓటేస్తున్నామని గుర్తు పెట్టుకోవాలి. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దే రూ.3 వేల పెన్షన్లు కొనసాగాలన్నా, 1 భవిష్యత్లో పెరగాలన్నా, కొందరికే పింఛన్లు ఇచ్చిన రోజులు మళ్లీ రాకూడదన్నా, లంచాల జన్మభూమి కమిటీలు కాటేయ కూడదన్నా - ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని ఇంటింటికీ వెళ్లి చెప్పాలి. ఇవాళ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరినీ సేవలతో విస్తరించిన ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలు, ఆరోగ్య ఆసరా, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష ఆదుకుంటున్నాయి. వీటి పేరు వింటే కోవిడ్ కష్టకాలంలో అందించిన సేవలు గుర్తుకొస్తాయి. పేదలు వైద్యం కోసం అప్పులపాలు కాకూడదన్నా, గడపగడపకూ వైద్యం అందించే పరిస్థితి కొనసాగాలన్నా లబ్ధిదారులే స్టార్ క్యాంపెయినర్లుగా ముందుకు రావాలని కోరాలి. మీకు మంచి జరిగితే నాకు ఓటేయం డి... మన పాలనలో మీకు మంచి జరిగితే నాకు ఓటు వేయండి అని, మీ బిడ్డకు మీరే సైనికులుగా తోడుగా నిలబ డాలని మనం నిబద్ధతతో సిద్ధం అంటుంటే ఏ ఒక్కరికైనా ఏం చేశారో చెప్పుకొనేందుకు ఒక్కటీ కనిపించని పరిస్థితిలో చంద్రబాబు ఉన్నారు. మేమూ సిద్ధం.. సంసిద్ధం అంటూ చంద్రబాబు పోస్టర్లు వేయిస్తున్నారు. ప్రజలకు మంచి చేయకుండా దేనికయ్యా సంసిద్ధం? ఎందుకు సంసిద్ధం? ఎవరితో యుద్ధం? పెత్తం దార్ల తరఫున చంద్రబాబు సంసిద్ధం అంటున్నాడంటే ఎవరితోనయ్యా నువ్వు యుద్ధం చేస్తున్నావ్?* ”



ప్రజాప్రశ్న
సోమవారం 19 ఫిబ్రవరి 2024

# నా ప్రజలే.. నా బలం...





- కార్యకర్తలే కొండంతఅండ
- ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్
- నా ఊపిరి ఉన్నంతవరకు నా ప్రజలకు అండగా ఉంటా, కంటికిరెప్పలా కాపాడుకుంటా..
- పార్టీకి వెన్నుపోటు పొడిచే వాడిని కాదు.. సేవచేసే వాడిని
- ఊపిరి ఉన్నంత వరకు జగనన్నతోనే నా ప్రయాణం
- వైసీపీలో గెలిచి పారాణి ఆరకముందే పార్టీ మారిన వ్యక్తిని నమ్మద్దు
- జగనన్న నమ్మి అవకాశమిస్తే నమ్మకాన్ని అమ్ముకున్న వారు మరొకరు
- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ పై ధ్వజమెత్తిన మేరీగ

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ప్రజలే నా బలగం, కార్యకర్తలే కొండంత బలం" అని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ , వైకాపా గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ అన్నారు.కంఠం ఉన్నంతవరకు ప్రజల మధ్యే ఉండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు.దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా .తుది శ్వాస వరకు మీ బిడ్డగా ఉంటా. ఈ సారి జరిగే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశీర్వదించండి అని గూడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ అభ్యర్థించారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ ఒక చచ్చు విత్తనమని, ఆయన ప్రజల మన్ననలు పొందలేరని స్పష్టం చేశారు. సిద్ధం అని తాము ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే, సంసిద్ధమని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పైన ఆయన మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ కు చురకలాంటించారు. సంసిద్ధమంటే గెలిచినా, ఓడినా సిద్ధమని అర్థం వస్తుందని, ఆ మాత్రం సంసిద్ధానికి అర్థం తెలియదా అని ప్రశ్నించారు. గూడూరు సమీపంలోని కామాక్షి నగర్ లో ఉన్న ముత్యమ్మారి అమ్మన్ కళ్యాణ మండపంలో గూడూరు రూరల్ మండలానికి సంబంధించిన సిద్ధం సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ మండలం నుంచే కాక, పట్టణం నుంచి కూడా పలువురు నేతలు హాజయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మెరిగ మురళీధర్ మాట్లాడుతూ టీడీపీలో టికెట్ రాకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జగన్మోహన్ రెడ్డి అవకాశం ఇస్తే పచ్చపారాణి ఆరకముందే పార్టీ మారి నమ్మకద్రోహం చేశారని మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ పై మండిపడ్డారు. తాను అలాంటి వాడిని కాదని మీ బిడ్డలా ఆశీర్వదిస్తే.కన్న బిడ్డలా మీ రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. దీనికి ముందుగా పలువురు నేతలు మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ను కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించి జగన్ కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోడూరు కల్పలత మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదవారికి, పెత్తందారులకు మధ్య పోటీ అని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పైన విమర్శలు గుప్పించారు. మున్సిపల్ చైర్మన్ గాను అవినీతి కి పాల్పడ్డారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వెన్నుపోట్లు పొడిచారని విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ మాట్లాడుతూ మృదుస్వభావి, అందర్నీ కలుపుకుని పోయే నేత మేరిగ మురళీధర్ ను గెలిపిస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. గూడూరు ఎంపీపీ గురవయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత యద్దల నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు రెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి కోడూరు మీరారెడ్డి, మగ్దుం మొహిద్దిన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. 50వేల మెజారిటీతో మేరీగ మురళీధర్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు మెట్ట రాధాకృష్ణారెడ్డి, ఎల్లా శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యువత బైక్, ఆటో ర్యాలీ నిర్వహించారు.



## కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్):** విద్యార్థులు ప్రయోజకులు అయిన అనంతరం వారి చదివిన విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అల్యూమినియం అసోసియేషన్ జి. ఐ . సి .టి అధ్యక్షుడు చంద్రమోహన్ మంగళ గిరి పేర్కొన్నారు.ఆదివారం గూడూరు పట్టణంలోని గూడూరు ప్రభుత్వ సిరామిక్ కలశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చదువుకున్న అభివృద్ధికి శక్తి మేర మా అసోసియేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగిందని, భవిష్యతులో కూడా కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకుని వారు చదువుకున్న విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు పడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో , కళాశాల ప్రిన్సిపా ల్ సత్యనారాయణ రావు , రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుబ్బా రావు,అసోసియేషన్ సెక్రెటరీ నక్క సుబ్రమణ్యం, శ్రీనివాస రావు, ట్రేజరర్ పాండు వేముల, నరసింహులు, సభ్యులు అరుణ్ కుమార్, రామ కృష్ణా, కోట వెంకటేష్, విజయ లక్ష్మి, జాలేంద్ర, తదితరులు పాల్గొన్నారు.





## జగనన్న సభకు తరలిపోయిన బస్సులు...




- నానా అవస్థలు పడిన మూడు రాష్ట్ర ప్రయాణికులు..
- శాపనార్థాలు పెట్టిన ప్రయాణికులు...
- తలపట్టుకున్న ఆర్టీసీ అధికారులు..
- బస్సులు లేకపోవడంతో ఆటోలకు పెరిగిన గిరాకీ

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ అన్ని పట్టణాలకు ముఖ్య కేంద్రం ఇక్కడ నిత్యం ప్రయాణికులతో బస్టాండ్ కిటకిటలాడుతోంది. ఆర్టీసీ అధికారులకు కూడ ఆర్థికంగా ఈ బస్టాండ్ ద్వారానే అధిక ఆదాయం వస్తుంది. అలాంటి బస్టాండ్ లో ఆదివారం నాడు బస్సులు లేకపోవడంతో మూడు రాష్ట్రలకు చెందిన ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. దీనితో ఆగ్రహించిన ప్రయాణీకులు ఒకసారిగా ఆర్టీసీ బస్టాండ్ అధికారులపై విరుచుకపడ్డారు. దీనితో ఆర్టీసీ బస్టాండ్ అధికారులు తలపట్టుకొన్ని సమాధానం చెప్పలేక పోయారు. తీరా విషయం ఏమిటి అంటే సూళ్లూరుపేట, గూడూరు,కోట, వాకడు, నెల్లూరు డిపోల కు చెందిన అన్ని బస్సులు అనంతపురం జిల్లాలో జరుగుతున్న జగనన్న సభ హకు భారీగా తరలించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆదివారం కావడం చెన్నై, హైదరాబాద్, బెంగళూరు కు వెళ్ళే వారు అధికంగా ఉంటారు దానికి తోడు పెళ్ళిళ్లు కూడా ఎక్కువగా ఉండంతో తెల్లవారుజామున నుంచే ప్రయాణికులు స్థానిక బస్టాండ్ కు చేరుకొన్నారు. గంటల తరబడి వెచ్చియున్న ఒక బస్సు కూడ రాకపోవడంతో అసలు విషయం తెలుసుకొని ఆర్టీసీ బస్టాండ్ అధికారులపై విరుచుకపడ్డారు.దీనితో ప్రయాణికులకు సమాధానం చెప్పలేక అధికారులు మొహం చాటేశారు. ఇది ఇలా ఉంటే ఇదే అదనంగా ఆటోవారు ప్రయాణికుల అవసరని బట్టి వందల రూపాయలు బాడుగలు వసూలు చేసేరు. బస్సులు లేకపోవడంతో కొంతమంది ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను, అధికార పార్టీ నేతలను తిట్టుకుంటూ ఇంటి బాట పట్టారు. నిత్యం జనం కోసం మేము అనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్కడో వందలకిలోమిటర్లు జరిగే తన సభకు వందల బస్సులను తరలించడం దారుణమని పలువురు ప్రయాణికులు ఆగ్రహించారు.

## తిరుమలలో నా సామిరంగా హీరోయిన్

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రముఖ కన్నడ, తమిళ, తెలుగు భాషా చిత్రాల కథానాయకి ఆషికా రంగనాథ్ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆషికా.. బ్రేక్ దర్శన సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. నందమూరి కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా 2023 ఫిబ్రవరి 10న విడుదల అయిన అమిగోస్ చిత్రంతో ఆషికారంగనాథ్ తెలుగుతెరకు పరిచయమయ్యారు. ఇటీవల నాగార్జున సరసన నా సామి రంగాలో నటించారు. ఆ సిని మాలో ఆమె నటన తెలు గు ప్రేక్షకులను ఆకట్టు కుంది . కాగా ఆల యం బయటకు వచ్చిన ఆషిక తో పలువురు భక్తులు సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు.



ప్రజాప్రశ్న సోమవారం 19 ఫిబ్రవరి 2024



# సైకో జగన్‌ను తరిమికొడదాం

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- తెదేపాలో భారీ చేరికలు
- పార్టీ పండుగ కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సైకో సీఎం జగన్మోహన్ రెడ్డిని వైకాపా అరాచపాలనను తరిమి కొడదామని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్వచ్ఛందంగా పార్టీలోకి అనేకమంది వస్తున్నారని అందరం కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కలిసి పనిచేస్తామని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు .గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిల్లకూరు మండలం బుధనం గ్రామానికి చెందిన అనేకమంది టిడిపి పార్టీలో చేరారు వారికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కండువాలు కప్పి స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఒక్కసారి అని నమ్మి వైసీపీ పార్టీని గెలిపించి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అనేకమంది పార్టీలోకి వస్తున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నామని అన్నారు పార్టీలోకి వచ్చిన వారు టిడిపి కుటుంబ సభ్యులతో సమానమని వారికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందరూ పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి,బిల్లు చెంచురామయ్య ,వెంకటేశ్వర రెడ్డి ,లీలావతి , రహీం,తదితరులు పాల్గొన్నారు





# భూపరిహారం అందడంపై వి.పి.ఆర్ కి కొమ్మరపూడి రైతులు ధన్యవాదాలు

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొమ్మరపూడి గ్రామానికి చెందిన పలువురు పేద రైతులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. జగనన్న కాలనీకి సంబంధించి భూసేకరణ పరిహారం బకాయిలపై పలువురు రైతులు గతంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కొందరు రైతులకు పరిహారం వచ్చిందని, మరో 62 మంది రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఆయన.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పేద రైతులకు పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఆయన.. 62 మంది రైతుల భూములకు సంబంధించి రూ.7.70 కోట్లు వారి వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యపై స్పందించి పరిష్కరించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం తన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. మమ్మల్ని ఆదుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు.

# గూడూరులో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్



- హాజరు కానున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ
- ప్రత్యేక గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి
- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్/) :** రేపు సోమవారం (నేడు) ఉదయం 10 గం. నుండి నిర్వహించనున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం గూడూరు ఆర్డీఓ కార్యాలయంలో. నందు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ అధ్యక్షతన డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని గూడూరు డివిజన్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ స్పందన కార్యక్రమంలో అర్జీదారులు ఇచ్చే ప్రతి సమస్యను జిల్లా కలెక్టర్ స్వయంగా తెలుసుకొని ప్రతి అర్జీకి రసీదు ను ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపే విధంగా విధంగా వారం రోజుల్లో పరిష్కరించేలా సంబంధిత డివిజన్, మండల స్థాయి శాఖ అధికారులకు సూచనలు ఇస్తారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి వివిధ శాఖల గూడూరు డివిజన్ పరిధిలోని డివిజనల్,మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా , జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడి ఆయాలకు సంవత్సరం వేతనాలు విడుదల



- 20 శాతం లంచం ఇస్తేనే వేతనాలు మంజూరు చేస్తా
- అయాల పై హుకుం జారీ చేస్తున్న సిడిపిఓ
- లంచాలు ఇవ్వని ఆయాలపై వేధింపులు చేస్తున్నట్లు ఆరోపణలు
- సిడిపిఓ అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లుసమాచారం
- ఆరోపణలన్నీ అవాస్తవాలు
- సిడిపివో మెహబూబి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పర్యవేక్షణలో చిన్నారులకు, అందుబాటులో విద్యనందించేందుకు ,గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి గ్రామంలో, పట్టణంలోని వార్డుల్లో అంగన్వాడీ కేంద్రాలను, మినీ అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసిన విషయం తెలిసిందే. సమ్మెను విరమింపచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఆమోదించారు.ఈ ఒప్పందంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు రావాల్సిన సంవత్సర వేతనాన్ని ఒక్కసారిగా విడుదల చేశారు. గూడూరు మండలం,అర్బన్ పరిధిలోని ఒక్కొక్క అయాకు 60 వేలు రూపాయల చొప్పున విడుదల చేశారు.గూడూరు సిడిపివో 20శాతం లంచం ఇస్తేనే జీతాలు ఇచ్చేందుకు సంతకాలు పెడతానని హుకుం జారీ చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. చాలీ చాలని జీతాలతో జీవిస్తున్న అయాలు సంవత్సర కాలంగా అప్పులు చేసి జీవనం గడిపామని కొంతమంది అయాలు లంచాలు ఇవ్వలేక, సిడిపివో బెదిరింపులను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అయాలు సిడిపివో అక్రమ ఆగడాలను భరించలేక విసిగి పోయి తిరుపతి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు సమాచారం.దీంతో స్పందించిన ఉన్నతాధికారులు శనివారం గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేసినట్లు కూడా సమాచారం. ఏది ఏమైనా సిడిపివో అక్రమాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపిస్తే నిజానిజాలు వెలు వడే అవకాశముంది.ఇదే విషయం పై సిడిపివో మెహబూబి ని ఫోన్ లో వివ రణ అడగ్గా అఫీసులో పని చేసే కొంతమంది సిబ్బంది కావాలనే నాపై అవా స్తవ ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.నా పై వచ్చే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు.శనివారం గతంలో అటెండర్ గా పని చేస్తున్న ఉద్యోగి పై వచ్చిన ఆరోపణల పై ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వచ్చి విచారణ చేపట్టారన్నారు.